



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు 8

# పక్వానికి రాకుండా వరి పైరును కొయ్యొద్దు

## జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పక్వానికి రాకుండానే వరి పైరును కోయరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులను కోరారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ గూడూరు, పెడన మండలాల్లో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వరి పైరు, తేమ శాతం పరీక్షించు పరికరాలను, గోతం సంచులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన గూడూరు, అనంతరం కంకటావ, ఆకులమన్నాడు గ్రామాల్లో పర్యటించి అక్కడ దాన్యం కొనుగోలు కేంద్రాలను, గోతం సంచులను పరిశీలించి సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులతో మాట్లాడి ఆయా గ్రామాల్లో ఎన్ని ఎకరాల్లో వరి పంట

మిగతా 2లో



# విస్తృత తనిఖీలతో

## నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

- ప్రజా భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తం ఉండాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, నవంబర్ 13, మేజర్ న్యూస్ :** ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ క్షేత్రస్థాయి అధికారులు విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరని.. అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పండగల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయాల వద్ద పటిష్ట భద్రత, రక్షణ ఏర్పాట్లు, సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోలు బంక్‌లు, థియేటర్లు వంటివాటిని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. ఏవైనా లోటుపాట్లు ఉంటే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొని, సరిదిద్దుకునేలా చూడాలన్నారు. మార్గదర్శకాల ప్రకారం అగ్నిమాపక వ్యవస్థలు ఉండాల్సిందేనని.. ప్రజల భద్రతతో ముడిపడిన విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతిచోటా ప్రజా భద్రతకు సంబంధించి నిర్దేశించిన ప్రమాణాలు

మిగతా 2లో...

అక్రమ లేఔట్‌లు, కామన్ సైట్ల

# అన్యాక్రాంతంపై డీపీఓ ఫైర్

- గండిగుంట్ల ఆక్రమణకు గురైన కామన్ సైట్ల పరిశీలన
- వారం రోజుల్లో చర్యలు తీసుకుంటాము
- కృష్ణాజిల్లా పంచాయతీ అధికారి జే.అరుణ

వివరాలు 2లో





# పక్వానికి రాకుండా వరి పైరును కొయ్యొద్దు





(మొదటిపేజీ తరువాయి)

వేశారని, ఎంత దాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని గోతం సంచులు సరిపడినన్ని ఉన్నాయా, ఎన్ని ఉన్నాయని, ఎన్ని కోత యంత్రాలు పనిచేస్తున్నాయని, ఎలాంటి పైరు కోస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రంలో ఉంచిన తేమశాతం పరీక్ష పరికరం మిల్లర్ల వద్ద ఉన్న తేమ శాతం పరీక్షా పరికరం ఒకే విధంగా తేమశాతాన్ని చూపిస్తున్నదా లేదా అని, తేమ శాతం ఎంత ఉంటుందని, ఎంతమంది మిల్లర్లతో అనుసంధానమై ఉన్నారని కలెక్టర్ అడిగారు. అందులకు గూడూరు గ్రామ వి ఏ ఏ జిల్లా కలెక్టర్కు వివరిస్తూ గ్రామంలో 30ఎకరాల్లో వరి కోతలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 305 మెట్రిక్ టన్నుల దాన్యం వచ్చిందన్నారు. రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కె ) ఒకటిలో 3 వేల గోతం సంచులు, ఆర్ఎస్కే లో 2 వేల గోతం సంచులు మొత్తం 5 వేల గోతం సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం 6 కోత యంత్రాలు నడుస్తున్నాయన్నారు. పగలు మాత్రమే కోతలు జరుగుతున్నాయన్నారు. పక్వానికి వచ్చిన వరిపైరు మాత్రమే కోస్తున్నారని, కోసినప్పుడు దాన్యం లో తేమ 20 శాతం ఉంటుందని, ఆరబెట్టిన తర్వాత 17 నుంచి 18 శాతం వరకు ఉంటుందన్నారు. ఇప్పటికీ దుర్గామాణిక్యం గూడూరు, ప్లాటినం ఇండస్ట్రీ చిలకలపూడి మిల్లర్లతో మాట్లాడి సిద్ధంగా ఉంచుకున్నామనీ వి ఏఏ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వరి కోతలు ఎక్కువై ధాన్యం ఎక్కువగా వస్తే సామర్ధ్యానికి మించి ఉంటే ఇతర మిల్లులతో కూడా ముందుగానే మాట్లాడి సిద్ధంగా ఉండాలన్నారు. తదుపరి కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ఇబ్బంది లేదని రైతులు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ధాన్యం సకాలంలో కొనుగోలు కాక చాలా ఇబ్బందులు పడ్డామని, ఈసారి మంచి ప్రణాళికతో జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సజావుగా చేసినందున ధాన్యం సాఫీగా కొనుగోలు జరుగుతోందని పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ గూడూరు మండలం కంకటావలో దెబ్బతిన్న ఎలకుర్రు మురికి కాలువ వంతెనను, అక్కడి వరి పైరులను పరిశీలించారు. ఆ వంతెన బాగు చేయించాలని అక్కడి రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తదుపరి కంకటావలోని శ్రీకృష్ణ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శించి అక్కడ గోతం సంచులను పరిశీలించారు. అనంతరం ఆకులమన్నాడు వెళుతూ మార్గమధ్యలో నారికేళ్ళ పాలెం లో కౌలు రైతు ఎర్రం శెట్టి గంగయ్య కు చెందిన కోతకోసి ఆరబెట్టిన ధాన్యాన్ని, గోతం సంచులను పరిశీలించారు. తదనంతరం గూడూరు మండలం ఆకులమన్నాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి అక్కడ విఏఏ తో మాట్లాడి ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 15 మంది రైతులు 742 క్వింటాళ్ల ధాన్యాన్ని తీసుకువచ్చారని వారందరికీ 17 లక్షల రూపాయల మేరకు ధాన్యం డబ్బులు చెల్లించడం జరిగిందని వీఏఏ కలెక్టర్కు వివరించారు. తదుపరి జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన పెడన మార్కెట్ యార్డ్ లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం సందర్శించి పెడన ఒకటి, మడక గ్రామాలకు సంబంధించి ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని నందమూరు గ్రామంలో విశాల సహకార పరపతి సంఘం రైతు సేవా కేంద్రం లను తనిఖీ చేసి అక్కడి షెడ్యూల్ రికార్డులను, గోతం సంచులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరం కొంతమంది రైతులు తమ ప్రక్కనున్న వరి పైరులను యంత్రాల ద్వారా కోస్తుంటే వారీ పైర్లను కూడా పక్వానికి రాకుండానే కోయడం జరిగిందన్నారు. ఈసారి అలా కాకుండా పక్వానికి రాని వరి పైరును తొందరపడి కోయరాదని కలెక్టర్ రైతులకు సూచించారు. అంతేకాకుండా అవసరమైతే రైతులకు సంబంధిత యంత్రాల యజమానులతో మాట్లాడి పంట కోసే విధంగా సహకారం అందిస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ప్రస్తుతం ఎండ బాగా ఉన్నందున ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకుని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమశాతం 17 ఉండేటట్లు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలన్నారు. తేమ శాతం ఎక్కువై ఏ ఒక్క రైతు నష్టపోకుండా ముందుగా జాగ్రత్తలు విధిగా పాటించాలన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గూడూరు, పెడన మండలాల్లో వరి ధాన్యం కొనుగోలుకు సిబ్బంది ఎంత మేరకు సిద్ధంగా ఉన్నారో ఆరా తీయడానికి పరిశీలనకు వచ్చామన్నారు. అన్నిచోట్ల సరిపడినన్ని నాణ్యత గల గోనెసంచులు ఉన్నాయన్నారు. ఇదివరకు ఏ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామో వారంతా నేడు సంతృప్తిగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో వరి కోతలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉన్నందున ఆమేరకు గోనే సంచులు, వాహనాలు సిద్ధంగా ఉంచుకున్నారా లేదా కూడా ఆరా తీశామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని బాగా ఎండబెట్టుకొని నాణ్యమైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. అంతే కాకుండా పక్వానికి రాని ధాన్యాన్ని తీసుకుని వస్తే కేంద్రాల్లో అంగీకరించరని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలుకు వ్యవసాయ గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర సిబ్బంది అందరూ అందుబాటులో సిద్ధంగా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు సజావుగా చేశామన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడీలు మణిధర్ ,రమాదేవి, గూడూరు తహసిల్దారు రాజ్యలక్ష్మి, డిటి ఆంజనేయులు, పెడన ఆర్ ఐ విజయలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు పూజిత, ప్రభాకరు, సుష్మ, కీర్తి, మీనాక్షి, సుభాష్ తదితర అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ లేఔట్‌లు, కామన్ సైట్ల అన్యాక్రాంతంపై డీపీఓ ఫైర్




**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** అక్రమ లేఔట్ లు, కామన్ సైట్ల అమ్మకాలపై జిల్లా పంచాయతీ అధికారి ఫైర్ అయ్యారు. గురువారం గండిగుంట్లోని పలు లేఔట్లను అన్యాక్రాంతమైన కామన్ సైట్లను నిశితంగా పరిశీలించారు. గ్రామ పరిధిలో కార్పొరేట్ పీపుల్ సంస్థ ఏర్పాటుచేసిన లేఔట్తో పాటు రోటరీ హాస్పిటల్ పక్కన ఉన్న లేఔట్ లోని ఆక్రమణ గురైన కామన్ సైట్లను ఆమె నిష్టంగా పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు అనంతరం డీపీఓ మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్ధం లేఔట్ లో కేటాయించిన పది శాతం ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజుల్లో మొత్తం లేఔట్లలో కామన్ సైట్లను గుర్తించి అన్యాక్రాంతం చేసిన వారిపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు.గత 20 సంవత్సరాల కాలంలో గండి గుంట గ్రామంలో ఏదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన అక్రమ లేఔట్ ల పై ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేస్తామన్నారు. గడచిన కాలంలో ఏర్పాటుచేసిన అక్రమ లేఔట్ ల పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కామన్ సైట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తెస్తామన్నారు. గ్రామ పరిధిలో మొత్తం 18 లేఔట్లు ఏర్పాటు చేయగా తొమ్మిది లేఔట్లకు ఎలాంటి అనుమతులు లేవని కేవలం రహదారులు మాత్రమే ఏర్పాటు చేశారని. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేవట్లు ఏర్పాటు చేసి లేఔట్ ప్లాన్ లో చూపిన కామన్ సైట్లను అక్రమంగా ఇతరులకు విక్రయించడం చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. గ్రామపంచాయతీలకు కామన సైట్లు రహదారులు చెందిన భూమి రిజిస్ట్రేషన్ చేయనప్పటికీ లేఔట్ ప్లాన్ అప్రూవల్లో పొందుపరిచిన విధంగా తప్పకుండా ఆయా భూములపై పంచాయతీకె అధికారం ఉంటుందన్నారు. పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన లేఔట్ లో పూర్తి బాధ్యత పంచాయితీలదేన న్నారు. ఆయా వెంచర్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయ డంతో పాటు కామన్ సైట్లకు సరైన రక్షణ కల్పించాల్సి ఉందన్నారు. లేవుట్ల సక్రమ నిర్వహణలో పంచాయతీ అధి కార యంత్రాంగం అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎం గండిగుంట గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన తొమ్మిది వెంచర్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని జిల్లా పంచాయ తీ అధికారి జే.అరుణ స్పష్టం చేశారు. గండిగుంటలో నెలకొన్న కామన్ సైట్ వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించి అన్యాక్రాంతమైన భూమిని ప్రజాప్రయోజనార్ధం పంచాయతీ చట్టపరంగా స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. లేఔట్ల పరిశీలనలో ఉయ్యూరు డిప్యూటీ ఎంపీడీవో ఏఎస్ఆర్ కోటేశ్వరావు పంచాయతీ కార్యదర్శి, కుమార్ రావు తోపాటు గ్రామ రెవెన్యూ సర్వేర్, పలువురు పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

పాటించాల్సిందేనన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే పెద్ద విపత్తుల బారినుంచి రక్షిస్తా యనే విషయాన్ని గుర్తుంచుకొని పకడ్బందీగా తనిఖీలను నిర్వహించి, నివేదిక లు పంపాలని ఆదేశించారు. అదే విధంగా తాగునీటి సరఫరా వ్యవస్థలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. స్టోరేజ్ ట్యాంకుల విషయంలోనూ నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. శిథిలావస్థ భవనాల విషయంలోనూ ని బంధనలకు అనగుణంగా చర్యలు తీసుకోవాలని కలక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్డీవోలు కావూ రి చైతన్య, కె.బాలకృష్ణ,కె.మాధురి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో రోడ్డుకు మరమ్మతులు



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** గ్రామంలోని రహదారి సరిగా లేకపోవడంతో రామన్నగూడెం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా ఎవరూ పట్టించుకున్న పాపనపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత వైసీపీ హయాంలోనూ ఎవరూ పట్టించుకో లేదు.అయితే గన్నవరం మ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో గ్రామ రహదారికి మోక్షం లభించింది. బాపులపాడు మండలం రామన్నగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరముల నుంచి జిల్లా పరిషత్ రోడ్డు గోతులతో అద్వానంగా మారింది. నడవడానికి, బైక్లు, ఆటోలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండటంతో గ్రామ ప్రజలు మన కూటమి నాయకులు అందరూ కలిసి డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ కి తెలియచేసారు.ఆయన వెంటనే స్పందించి ప్రజల ఇబ్బందులను గన్నవరం మ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించారు.ఎమ్మెల్యే యార్లగడ్డ తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం ఐదు లారీల్లో గ్రావిల్ రామన్నగూడెం గ్రామానికి పంపించడం అలాగే జెసిబి సహాయంతో పోసిన గ్రావెల్ ని దగ్గర ఉండి కూటమి నాయకులు సర్పంచ్ చదును చేయించడం జరిగింది. పిలిస్తే పలికే మంచి మనిషి ఎమ్మెల్యే యార్లగడ్డ అని గన్నవరం నియోజకవర్గం లో అభివృద్ధి బాటలో వెళ్తున్న ఎమ్మెల్యేకి రామన్నగూడెం ప్రజలు యార్లగడ్డ కు కృతజ్ఞతలు తెలిపారు. అట్లాగే సమస్యల పరిష్కారంలో వేగవంతం గా స్పందిస్తున్న వెంకట్రావ్ గన్నవరం గడ్డ మీద మళ్లీ మళ్లీ ఎమ్మెల్యే గా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని గ్రామ ప్రజల అన్నారు.

# సైబర్ఎడ్జ్ ప్రారంభంతో దక్షిణ భారత సైబర్ బీమా మార్కెట్‌పై టాటా ఏఐజీ పెద్ద పందెం వేసింది

**అమరావతి, నవంబర్ 12, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, కంపెనీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎమ్ ఎస్ఎమ్ఇలను పెరుగుతున్న సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి రూపొందించిన సమగ్ర సైబర్ బీమా పరిష్కారమైన సైబర్ ఎడ్జ్‌ను ప్రారంభించినట్లు నేడు ప్రకటించింది. రాబోయే మూడు సంవత్సరాలలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ ప్రీమియంలో దాదాపు 25% వాటాను అందిస్తుందని టాటా ఏఐజీ ఆశిస్తోంది. అదే సమయంలో ఈ ప్రాంతంలో 2 రెట్ల వ్యాపార వృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. తమ ఫైనాన్షియల్ లైన్స్ పరిధిలో ఈ ఎదుగుదల వృద్ధి బలమైన ఎంటర్‌ప్రైజ్ లను కలుపుకోవడం ద్వారా సాధ్యం కానుంది. హైదరాబాద్, వైజాగ్, విజయవాడలోని ఐటీ పారిశ్రామిక క్లస్టర్‌లలో పెరుగుతున్న సైబర్ సంసిద్ధత ఈ ధోరణికి మరింత మద్దతు ఇస్తోంది. పరిశ్రమ నివేదికలు గణాంకాల ప్రకారం, సైబర్ నేరాలలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ కలిపి భారతదేశంలో రెండవ స్థానంలో ఉన్నాయి. గత 2024లో రెండు రాష్ట్రాలు 6.2 మిలియన్లకు పైగా మాల్వేర్ గుర్తింపులు, 17,500 రాన్సమ్‌వేర్ సంఘటనలను చవి చూశాయి, డేటా ఉల్లంఘన సగటు ఖర్చు రూ.19.5 కోట్లకు చేరుకుంది. ఇవి అత్యధికంగా లక్ష్యంగా చేసుకున్న రంగాలలో దక్షిణ భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఫార్మాస్యూటికల్స్, ఐటి/ఐటిఇఎస్, బిఎఫ్ఎస్ఐ, తయారీ రంగాలు ఉన్నాయి. 300 సిఎక్స్ఓల నుంచి వచ్చిన సేకరించిన మూల్యాంకనాల ఆధారంగా, టాటా ఏఐజీ దాని నాలెడ్జ్ భాగస్వామి డన్ – బ్రాడ్‌స్ట్రీట్ ఇండియాతో కలిసి చేసిన పరిశోధన నివేదిక ‘ హొరిజన్ వాచ్: ఎమర్జింగ్ రిస్క్ రిపోర్ట్’ ప్రకారం... అత్యాధునిక సాంకేతిక పురోగతినే సరికొత్త ప్రమాదాలకు ప్రధాన చోదకంగా 83% వ్యాపారాలు భావిస్తున్నాయని తేల్చింది. ఈ సందర్భంగా టాటాఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ లైన్స్, నేషనల్ హెడ్ – ఫైనాన్షి యల్ లైన్స్, నజ్మ్ బిల్గ్రామి మాట్లాడుతూ “సైబర్ ముప్పు విస్తృతి అత్యంత వేగంగా వృద్ధి చెందు తోంది, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ డిజిటల్‌గా బాగా చురుకైన ప్రాంతాలుగా ఉన్నా యి. అలాగే సైబర్ నేరాలకు కూడా అవి లక్ష్యం గా ఉన్నాయి. సైబర్ ఎడ్జ్‌తో, ఇక్కడి వ్యాపా రాలు తమ రక్షణలను బలోపేతం చేసుకోవడా నికి, వేగంగా స్పందించడానికి, చాకచక్యంగా కోలుకోవడానికి వీలు కల్పిస్తున్నాము. ఈ ఉత్పత్తి నష్టాలను భర్తీ చేయడానికి మాత్రమే కాకుండా, సంస్థలు నిజమైన సైబర్ స్థితిస్థాపకతను నిర్మించడంలో సహాయపడటానికి నిర్మించబడింది.” అని చెప్పారు. సైబర్ ఎడ్జ్ ఎండ్ – టు– ఎండ్ ఆర్థిక కార్యాచరణ రక్షణను అందిస్తుంది ఫోరెన్సిక్ పరిశోధనలు, డేటా పునరుద్ధరణ, చట్టపరమైన మద్దతు, దోపిడీ నిర్వహణ వ్యాపార అంతరాయ నష్టాలను కవర్ చేస్తుంది.

సైబర్ ఎడ్జ్ ముఖ్య ప్రయోజనాలు:

**ఫస్ట్ రెస్పాన్స్ కవర్:** తొలి 24గంటలు చాలా కీలకం...ఏదైనా సంఘటన రిపోర్ట్ చేసిన 2గంటల్లోనే 24/7x365 అందుబాటులో ఉండే టాటా ఏఐజీ న్యాయ, ఐటీ ఫోరెన్సిస్ నిపుణుల బృందం..

**బ్రికింగ్ రికవరీ:** సైబర్ దాడి కారణంగా డేటాను నిల్వ చేయడానికి ఉపయోగించే కంప్యూటర్ సిస్టమ్స్ దెబ్బతిన్న పరిస్థితుల్లో వాటి భర్తీ ఖర్చును కవర్ చేస్తుంది.

**నెట్‌వర్క్ నష్ట గణన:** ఫోరెన్సిక్ అకౌంటింగ్ ఫీజుల కవరేజీతో సహా వ్యాపార అవసరాలకు అనుగుణంగా స్థూల లేదా నికర లాభ కవరేజీని ఎంచుకోగల సౌలభ్యం.

**విస్తృత కంప్యూటర్ సిస్టమ్ రక్షణ:** బివైఓడి (బ్రింగ్ యువర్ ఓన్ డివైజ్)... ఆపరేషనల్ టెక్నాలజీస్, ఇండస్ట్రియల్ కంట్రోల్, స్కాడా సిస్టమ్‌లను కూడా కవర్ చేస్తుంది.

# ఐక్యూ 15 ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభం

**గుంటూరు, నవంబర్ 13, మేజర్ న్యూస్ :** హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ, తన తాజా ఫ్లాగ్‌షిప్ ఐక్యూ 15ను నవంబర్ 26న భారత మార్కెట్‌లో విడుదల చేయనుంది. ప్రీమియం పనితీరు, ఆధునిక కెమెరా, సాఫ్ట్‌వేర్, ఏఐ సామర్థ్యాలు, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్‌తో ఈ ఫోన్ కొత్త ప్రమాణాలను సృష్టించబోతోంది. ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభమవుతుంది. కస్టమర్లు రూ.1000 రిఫండబుల్ అమౌంట్ చెల్లించి ప్రయారిటీ పాస్ పొందవచ్చు. దీని ద్వారా ఉచిత ఐక్యూ టీడబ్ల్యుఎస్ 1ఈ ఇయర్‌బడ్స్, 12 నెలల అదనపు వారంటీ వంటి ప్రత్యేక ప్రయోజనాలు లభిస్తాయి. పరిమిత సంఖ్యలో పాస్‌లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. డిస్‌ప్లే పరంగా ఐక్యూ 15లో శామసాంగ్ 2కే ఎం14 ఎల్ఈఏడీ, ఓఎల్ఈఏడీ డిస్‌ప్లేను ఉపయోగించారు. ఇది ఆండ్రాయిడ్ ఫోన్లలో తొలిసారి. ఇది 2కే రిజల్యూషన్, 144హెచ్జెడ్ అడాప్టివ్ రిఫ్రెష్ రేట్, 6000 నిట్స్




లోకల్ పీక్ బ్రైట్‌నెస్‌తో భారతదేశంలోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేగా నిలుస్తోంది. డాల్బీ విజన్, ట్రిపుల్ అంబియంట్ లైట్ సెన్సర్లు మరింత సహజమైన, లైవ్ విజువల్ అనుభవాన్ని అందిస్తాయి. పర్ఫార్మెన్స్ పరంగా ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్ ఉంది. ఆండ్రాయిడ్ 16 ఆధారిత అరిజన్ఓఎస్ 6తో పని చేసే ఇది 4 మిలియన్ కంటే ఎక్కువ స్కోర్ సాధించింది. 5 ఏళ్ల ఓఎస్ అప్‌డేట్‌లు, ఏడేళ్ల సెక్యూరిటీ సపోర్ట్‌తో ఇది ఐక్యూ అత్యంత ఫ్యూచర్-రెడీ ఫోన్‌గా నిలుస్తోంది. సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ 3.8కే వీసీ కూలింగ్ సిస్టమ్ రే ట్రేసింగ్ టెక్నాలజీ వంటి ఫీచర్లు గేమింగ్‌ను మరింత రియలిస్టిక్‌గా చేస్తాయి. కెమెరా విభాగంలో, ఇది 50ఎంపీ ట్రిపుల్ కెమెరా సిస్టమ్ (సోనీ ఐఎంఎక్స్ సోనీ921 మెయిన్ సెన్సార్, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫోటో, 50పీ అల్ట్రా వైడ్), 32ఎంపీ ఫ్రంట్ కెమెరాతో వస్తుంది. పవర్ పరంగా, 7000ఎంఏహెచ్ బ్యాటరీ, 100డబ్ల్యు ఫ్లాష్ ఛార్జ్, 40డబ్ల్యు వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ లభిస్తుంది.ఈ ఫోన్ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ఆల్ఫా ఎడిషన్ (మ్యాట్ బ్లాక్), లెజెండ్ ఎడిషన్ (వైట్, ట్రై-కలర్ లోగోతో). ఐక్యూ 15 స్టైల్, స్మార్ట్ టెక్నాలజీని సమపాళ్లలో కలిపిన కొత్త తరహా ఫ్లాగ్‌షిప్!

# ఆత్మీయ జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** చెవుటూరులో జరిగిన నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ప్రమాణ స్వీకారం చేసిన మన జి.కొండూరు మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులకు అదేవిధంగా క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్, కొ- కన్వీనర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు, ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి ఎంతో అభిమానంతో నియోజకవర్గ వ్యాప్తంగా అనుకున్న దాని కంటే అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు, వక్తలు పిలుపునిచ్చిన విధంగా ప్రజల సేవ కొరకు నిరంతరం పనిచేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం, మన ప్రియతమ తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి స్వర్ణాంధ్ర -2047 విజన్‌లో, మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న గౌరవ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నాయకత్వంలో ముందుకు సాగుతూ ప్రజలకు సేవ, ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కోరుకుంటూ మీ అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపినవేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు (నాని), జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.




## దృష్టి లోపం ఉన్నవారి కోసం ఏఐ స్మార్ట్ గ్లాసెస్‌ను ఆవిష్కరించిన బెంగళూరు విద్యార్థి

**విజయవాడ మేజర్ న్యూస్ :** బెంగళూరుకు చెందిన 19 ఏళ్ల తుషార్ షా, దృష్టి లోపం ఉన్నవారి కోసం ఏఐ స్మార్ట్ గ్లాసెస్ ను ఆవిష్కరించాడు. స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండవ సంవత్సరం చదువుతున్న ఈ ఇంజనీరింగ్ విద్యార్థి, ఒక గాడ్జెట్‌ను మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత, ఆవిష్కరణ కలయికను ప్రతిబింబించే పరిష్కారాన్ని అందించాడు. అతని ఆవిష్కరణ, పెర్సీవియా దృష్టి లోపం ఉన్నవారికి సహజమైన గ్లాసెస్ శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 జాతీయ విజేతలలో అతనికి స్థానం సంపాదించింది. శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో సంస్థ యొక్క ప్రధాన విద్యా కార్యక్రమం. ఇది యువ ఆవిష్కర్తలను వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం కార్యక్రమం ఏఐ ఫర్ ఎ సేఫర్, స్మార్టర్ అండ్ ఇంక్లూజివ్ భారత్, ఫ్యూచర్ ఆఫ్ హెల్త్, హైజీన్ అండ్ వెల్-బీయింగ్ ఇన్ ఇండియా, ఎన్విరాన్మెంటల్ సస్టైనబిలిటీ వయా టెక్నాలజీ, సోషల్ చేంజ్ త్రూ స్పోర్ట్ అండ్ టెక్ అనే అంశాలపై కేంద్రీకృతమైంది. ఈ థీమ్‌లలో ఆవిష్కరణాత్మక పరిష్కారాలను అందించిన నాలుగు విజేత జట్లు ఐఐటి ఢిల్లీలో ఒక కోటి రూపాయల విలువైన మద్దతును పొందాయి.

## రోడ్డు భద్రతాపై అవగాహన



**విజయవాడ మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా అవగాహనను పెంపొందించడానికి, హోండా మోటార్‌సైకిల్ & స్కూటర్ ఇండియా, దాని కిడ్స్ కార్నివాల్ కార్యకలాపాల్లో భాగంగా, విజయవాడ సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో రేవేంద్రపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది.

## అగ్రశ్రేణి క్రియేటర్లతో శామ్‌సంగ్ టీవీ ప్లస్ ఒప్పందం




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అగ్రగామి ఉచిత ప్రకటన ఆధారిత స్ట్రీమింగ్ టెలివిజన్ సేవ శామ్‌సంగ్ టీవీ ప్లస్, ఇప్పుడు ప్రపంచంలోని అగ్ర సృష్టికర్తలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, వారి ప్రత్యేక ఫాస్ట్ ఛానెల్‌లను నేరుగా ఇంటిలోని పెద్ద తెరపై తీసుకువస్తోంది. భారతదేశంలో ప్రారంభించిన ఆరు ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఛానెళ్లలో, మార్క్ రాబర్ మొట్టమొదటి ఉచిత ప్రకటన ఆధారిత స్ట్రీమింగ్ టీవీ ఛానెల్ ప్రపంచ ప్రీమియర్ కూడా ఉంది. ప్రస్తుతం, శామ్‌సంగ్ టీవీప్లస్ 160కి పైగా ఛానెళ్లను అందిస్తూ, దేశవ్యాప్తంగా 14 మిలియన్లకు పైగా శామ్‌సంగ్ స్మార్ట్ టీవీలలో అందుబాటులో ఉంది. 71 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లను కలిగిన మార్క్ రాబర్, నాసా మాజీ ఇంజనీర్, ఆవిష్కర్త, విద్యావేత్త, ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన సృష్టికర్తలలో ఒకరు. ఇప్పుడు టెలివిజన్ ప్రేక్షకులకు శాస్త్రం, సృజనాత్మకత, వినోదం కలగలిసిన అనుభవాన్ని అందిస్తున్నారు.



## శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక చమ్మనగిరిపేటలో వేంచేసి ఉన్న గాంధీ బొమ్మ శివాలయంలోకార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ మహిషా సుర మర్దిని సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతము, కార్తిక సమరాధన ఏర్పాటు జరిగింది. ఈ సామూహిక సత్యనారాయణ వ్రతంలో75 మంది జంటలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తమ్మిని రాధాకృష్ణ, సెక్రటరీ ఎండురి సురేష్, కమిటీ సభ్యులు నమ్ముల నాగప్రసాద్ తమన పాండు రంగ నారాయణ రావు కొల్లిపర బాలాజీ ట్రెజరర్, చేబ్రోలు గాయత్రి, ఆలయ ప్రధాన అర్చకులు చేబ్రోలు బాబి, గట్టుపల్లి సాయి చరణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఘనపాటి బ్రహ్మశ్రీ జొన్నలగడ్డ వాసు, కుమారులు జొన్నలగడ్డ సాయి నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు మొదలగు వారు దేవాలయానికి హాజరై సత్య దేవుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పూజ చేసుకున్న వారందరికీ స్వామి వారి వెండి ప్రతిమలు అందజేశారు. బ్లూ డాట్ కొరియర్ వారు స్టీల్ బకెట్లు పూజ చేసుకున్న వారందరికీ అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మొక్కలు నాటిన ప్రిన్సిపాల్



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మొవ్వ కళాశాలలో పనిచేసి బదిలీపై విజయవాడ పాయకాపురం కాలేజీకి వెళ్లిన లైబ్రేరియన్ వంగా సర్వారెడ్డి తాను పని చేసిన మొవ్వ కాలేజి పై ఉన్న మమకారానికి దాతృత్వంగా 10వేలు రూపాయల విలువ చేసే గ్రీనరీ మొక్కలను ప్రిన్సిపాల్ సత్యనారాయణ కు అందించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు సిమెంటు రోడ్డుకు ఇరువైపులా నాటించడమైనది ఈ మొక్కల వల్ల కళాశాల లోపల ఆవరణమంతా పరిశుభ్రంగా పచ్చదనంతో కళకళలాడుతుంది ఈ మొక్కలు ఏర్పాటు చేసినందుకు సర్వ రెడ్డికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలపడమైనది

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల మూడవ శనివారం నాడు నిర్వహించే శుభ్రత కార్యక్రమంలో అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ, భవనాలు, లేవుట్ల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెలలో మూడవ శనివారం నవంబర్ 15వ తేదీన సమాజ, వ్యక్తిగత పరిశుభ్రత అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి, వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం వంటివి ప్రోత్సహించడం, అదేవిధంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ఆ రోజున కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, బస్టాండ్లు తదితర ప్రజా మరుగుదొడ్లను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం ఉదయం ఏడు గంటలకే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని, నగర పరిధిలోని ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని, విజయవాడ వంటి ప్రాంతాల నుంచి వచ్చేవారు వాహనాలను షేర్ చేసుకుని రావాలని సూచించారు. ఈ నెలకు కలెక్టరేట్లోని ఖజానాధికారి భవనం వెనుక ఉన్న సమాచార శాఖకు కేటాయించిన భవన ప్రాంగణంతో పాటు సాంఘిక సంక్షేమ శాఖ భవన ప్రాంగణాలను శుభ్రం చేయడం జరుగుతుందని, సంబంధిత శాఖల ఉద్యోగులతో పాటు ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాలో అనధికార లేఅవుట్లు, ఆమోదం పొందని లేఔట్లు ప్లాట్లు కనుబద్ధీకరించుకునే అవకాశం కల్పించిందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా అవగాహన కలిగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో కే చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థుల రక్తపోటు, ఎత్తు, బరువు, శరీర కొలతలు వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులు చురుకుగా పాల్గొని, కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేశారు. డాక్టర్ వై. విజయకృష్ణ విద్యార్థులను పరిశీలించి, వారికి సరైన ఆరోగ్య సూచనలు అందజేశారు. సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, శుభ్రత,, మానసిక ప్రశాంతత ప్రాముఖ్యతపై విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ వి. నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ బి. కిశోర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. బాపూజి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పటాన్ హాజ్, అసిస్టెంట్ ఎన్ఎస్-ఎస్ ఆఫీసర్ కుమారి జైనబ్ ఈ కార్యక్రమంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి. నరసింహారావు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యమే వారి విద్యా ప్రగతికి పునాది.ఇలాంటి వైద్య శిబిరాలు ఆరోగ్య చైతన్యాన్ని పెంచుతాయి" అన్నారు. వైస్ ప్రిన్సిపల్ బి. కిశోర్ విద్యార్థులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. బాపూజి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక సేవకు అంకితభావంతో పనిచేయడం అభినందనీయం అని అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పటాన్ హాజ్, అసిస్టెంట్ ఆఫీసర్ జైనబ్ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన విద్యార్థులను ప్రశంసించారు.శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా తమ ఆరోగ్య స్థితి గురించి అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ శిబిరం ద్వారా కళాశాలలో ఆరోగ్య చైతన్యం, సేవా భావం,, సామాజిక బాధ్యతా స్పృహ మరింతగా పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది

### మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన సమస్త వారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు గాను జీవన ఉపాధుల అభివృద్ధి పథకం కింద మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్‌వద్ద డ్వాక్రా మహిళ అయిన అర్జ కన్యా కుమారికి 5 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ప్రభుత్వపరంగా యూనియన్ బ్యాంకు వారిచే ఇప్పించి, ఆమె కుటుంబ ఉపాధి కోసం వ్యాపారం చేసుకునేలా ఉండేందుకుగాను ఇచ్చిన లోను ఆమె సద్వినియోగం చేసుకొని భాస్కరపురంలో లోహిత కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ ఏర్పాటు చేసినందున ఆ జనరల్ స్టోర్ ను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, మెప్మా సిబ్బంది లు గురువారం ఆ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లాడుతూ.డ్వాక్రా మహిళలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంతో అండగా ఉంటోంది అని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం మెప్మా ఆధ్వర్యంలో జీవన ఉపాధుల అభివృద్ధి పథకం కింద డ్వాక్రా మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకుగాను



ఐదు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలను కూడా పారిశ్రామికవేత్తలుగా చేయాలనేటటువంటి మంచి ఆలోచనతో పని చేస్తున్నారు అన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర సూచనలతో మచిలీపట్నం నగరంలో డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇటువంటి వడ్డీ లేని రుణాలు 500 మంది దాకా ఇస్తాము అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.తెలుగుదేశం ప్రభుత్వం మొట్టమొదటి నుండి మహిళలకు అండగా ఉండేందుకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారికి ఉపయోగపడే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోంది అన్నారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా మహిళలకు ముద్ర లోన్లు, చిరు వ్యాపారులకు పీఎం స్వానిధి కింద మొదటి విడతగా 15 వేల రూపాయలు, రెండో విడతగా 25 వేల రూపాయలు, మూడో విడత గా 50వేల రూపాయలు అందించి చిరు వ్యాపారులను ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ 45వ డివిజన్ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ,ఆర్థికంగా మహిళలను బలోపేతం చేస్తే ఆ కుటుంబాలు బాగుంటాయని, మహిళ బాగుంటే ఆ కుటుంబం అంతా బాగుంటుంది అని చంద్రబాబు చక్కటి ఆలోచనతో మహిళలకు ఎన్నో ప్రోత్సాహాలు ఇస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ, మహిళలను ముందంజలో ఉంచాలని చంద్రబాబు చేసే ఆలోచన మంచి నిర్ణయం అన్నారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలనలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో 45వ డివిజన్‌లో అర్జ కన్యాకుమారి కుటుంబాన్ని ఆదుకునే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర వడ్డీ లేని రుణం ఐదు లక్షల రూపాయలు ఇప్పించి ఆ కుటుంబానికి భరోసా కల్పించినందుకు మంత్రి కొల్లు రవీంద్ర కు ఫణి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఎం ఎం భోగేశ్వర రావు, సి ఓ, సునీల,45వ డివిజన్ ఆర్పి, ఎస్ ప్రభావతి తదితర మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తల బలంతో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టీడీపీ

## సమిష్టిగా పనిచేసి పార్టీని బలపరచండి : ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు మేజర్ న్యూస్:** కార్యకర్తల బలంతో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల, గ్రామ, బూత్, క్లస్టర్ నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం పామర్రులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ కార్యకర్తలే బలంగా తెలుగుదేశం పార్టీ పునాదులు ఉన్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. దేశంలోనే అత్యంత క్రమశిక్షణ, అంకిత భావం కలిగిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ స్వంతమని ఆయన పేర్కొన్నారు. కేవలం వంద రూపాయల పార్టీ సభ్యత్వంతో 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కలిగి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే నని పేర్కొంటూ ఇందుకు ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్ లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయనే విషయాన్ని ప్రస్తుతం ఏర్పడిన నూతన కమిటీలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ఉండి రానున్న కాలంలో పార్టీని మరింత పటిష్ట పరచాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కోటి మందికి పైగా కార్యకర్తలతో నిండి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన పేర్కొన్నారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సమిష్టి కృషితో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రస్తుతం బాధ్యతలు చేపడుతున్న నూతన కమిటీలపై ఉందనే విషయాన్ని మరువరాదని సూచించారు. గ్రామాల్లో నాయకులు కార్యకర్తలను కలుపుకుని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కుమార్ రాజా పర్యవేక్షణలో నియోజకవర్గ పరిశీలకులు, సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు నూతన కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల పార్టీ అధ్యక్షులుగా పామర్రుకు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మొవ్వకు రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, పమిడిముక్కలకు రాజులపాటి శ్రీనివాసరావు, తోట్లవల్లూరుకు వీరపనేని శివరామ ప్రసాద్, పెదపారుపూడికి చలసాని రమేష్ చౌదరి (చంటి) లతోపాటు ఆయా మండలాల పరిధిలోని యూనిట్, క్లస్టర్, గ్రామ కమిటీలు, బూత్ కమిటీల నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు లతోపాటు పలువురు సీనియర్ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఎస్సీ బాలికల వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ





**పామర్రు మేజర్ న్యూస్ :** బాలికల విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. అన్ని రంగాలలో నేడు మహిళలు ఎదుగుతున్న క్రమంలో బాలికలకు సకల సౌకర్యాలతో కూడిన నూతన వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు లో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి గురువారం ఆయన స్థానిక చాట్లవానిపురం లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉండి తల్లిదండ్రులు బాలికలను పాఠశాలలకు పంపని తరుణంలో ఇటువంటి వసతి గృహాలు చదువుకునే బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలనే లక్ష్యంతో అందుకు అనుగుణంగా అవసరమైన నిధులను విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఉన్న వసతిగృహ భవనంపూర్తిగా శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ భవన నిర్మాణాన్ని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోనికి తీసుకురావాలని ఆయన అధికారులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై వైసీపీ దుష్ప్రచారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్య ప్రమాణాలను అసాధారణ స్థాయిలో పెంచడానికి ఉద్దేశించిన కీలకమైన ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యం పీపీపీ విధానంపై వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు బుధవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని ఇది కేవలం ప్రభుత్వానికి, ప్రైవేట్ రంగానికి మధ్య ఒక సమర్థవం తమైన భాగస్వామ్యం మాత్రమే నని స్పష్టం చేశారు.కాలేజీలపై నియంత్రణ, యాజమాన్య హక్కులు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటాయని, విద్యార్థులకు ఫ్రీ సీట్లు యథావిధిగా ఉంటాయని పేర్కొన్నారు మెడికల్ కాలేజీలలో కన్వీనర్ కోటా సీట్లు, ఫీజుల నియంత్రణ విషయంలో ఎటువంటి మార్పు ఉండవని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరగడానికి, నిధుల సమీకరణ కోసం ఈ విధానం అవసరమని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం 17 కాలేజీలు కట్టామని చెప్పుకోవడం అవాస్తవమని, కేవలం 17% మాత్రమే ఖర్చు పెట్టిందని, కొన్ని కాలేజీల్లో కనీసం సిబ్బంది, హాస్టళ్లు కూడా లేవని, అడ్మిషన్లు తీసుకురాలేక పోయారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, ఘంటసాల రాజామోహన రావు, దాసినేని శ్రీనివాసరావు, బచ్చు రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో కూచిపూడి సుబ్బారావు ఇటీవల మరణించగా స్థానిక శాసనసభ్యులు వరల కుమార్ రాజా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆయన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆయనకు మంజూరైన 82వేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ళపూడిలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే




**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముళ్ళపూడి గ్రామంలో పలువురిని స్థానిక శాసనసభ్యులు గొర్ల కుమార్ రాజా పరామర్శించారు. ముళ్ళపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండి విజయసారథి తల్లి ఇటీవల మరణించగా వారి గృహమునకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే అదే గ్రామంలో యర్రపోతు అరుణకుమారి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి గృహమునకు వెళ్లి ఆమెను కూడా ఎమ్మెల్యే పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ముస్లిం మైనార్టీల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్ అన్నారు. ఏ కొండూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు రెండో విడతగా 90 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. ఇమామ్ మౌజన్లకు జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు విడుదల చేశారన్నారు. హజ్ యాత్రకు లక్ష రూపాయలు, దుల్హాన్ పథకం కింద 50వేల రూపాయలు, మసీదు మరమ్మతులకు నగదు,ఎన్నో షాదీఖానాలు నిర్మాణం చేసి ముస్లిం మైనారిటీలకు ఆదుకుంటున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల కోసం ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టి ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముస్లిం మైనార్టీల తరఫున సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మైలవరంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం గ్రంథాలయ శాఖ 58 వారోత్సవాలు జరుపబడునని 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ శాఖ తెలిపింది ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు వ్యాసరచన, రంగవల్లి ముగ్గుల చిత్రలేఖనం వకృత్యం తదితర పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ శాఖ వారు తెలిపారు. విద్యార్థులకు మైలవరం గ్రంథాలయ శాఖ బహుమతులు 20వ తేదీన ప్రధానోత్సవం చేయబడిననీ గ్రంథాలయ శాఖ వారు తెలిపారు.

## కేశ్ కింగ్ గోల్డ్ పేరుతో ఇమామీ కేశ్ కింగ్




విజయవాడ మేజర్ న్యూస్ : ప్రఖ్యాత హెయిర్ కేర్ బ్రాండ్ కేశ్ కింగ్ కు ఒక సరికొత్త రూపాన్ని ఇవ్వడానికి రీ బ్రాండింగ్ చొరవ లో ప్రధమాంశంగా కేశ్ కింగ్ గోల్డ్ ను ప్రవేశపెట్టారు. దీనివలన బ్రాండ్‌కు ఒక క్రొత్త గుర్తింపు, ప్రతిపాదన, ప్యాకేజింగ్‌కు ఒక సరిక్రొత్త, ఆకర్షణీయమైన స్థానం పొందింది. ఈ రీబ్రాండింగ్ చొరవ కారణంగా ఇమామి తన బ్రాండ్ కేశ్ కింగ్ కోసం ఒక ప్రత్యేక వ్యూహాత్మక మార్పును స్వీకరించింది. ఉత్పత్తి ఈ సరిక్రొత్త రూపం కారణంగా గ్రాహకులకు అత్యున్నత నాణ్యత, సమర్థత, ఉపయోగాల లాభం సరిక్రొత్త రూపంలో పొందగలరు. బ్రాండ్ ఆయుర్వేద పారంపర్యతను చెదరకుండా నిలుపుతూ ఈ సరిక్రొత్త ఉత్పత్తి గ్రాహకుల కోరికలను అనుసరించి తయారు చేయబడింది. ఇందులో గ్రో బయోటిన్, ప్లాంట్ ఒమేగా 3-6-9 వంటి ప్రముఖ వైజ్ఞానిక శక్తివంతమైన క్రియ కలిగిన మూలపదార్థాలతో 21 నమ్మకమైన ఆయుర్వేద వివిధ మూలికల తత్వాలు ఉన్నాయి. ఇది జుట్టు పెరుగుదల, జుట్టు రాలిపోవడాన్ని అరికట్టడానికి క్లినికల్లీ సర్టిఫికెట్ పొందింది.

## అంతర్జాతీయ మార్కెట్లలో గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధం

### కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

విజయవాడ మేజర్ న్యూస్ : 'వన్ ధన్ నుంచి వ్యాపార్ ధన్'గా పరివర్తన చెందాలని, ఎగుమతి సామర్థ్యం ఉన్న అన్ని గిరిజన ఉత్పత్తులకు ఈ-కామర్స్ వేదికలు, వస్తు ప్రదర్శన, అమ్మకాలకు సంబంధించిన అంతర్జాతీయ సౌకర్యాలు, టోకు- రిటైల్ వాణిజ్య వ్యవస్థలతో సహా వివిధ మార్గాల ద్వారా వాణిజ్య శాఖ నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన గిరిజన వ్యాపార సమ్మేళనం-2025లో ఈ మేరకు ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువాల్ ఓరం కూడా హాజరయ్యారు. గిరిజన వ్యవహారాలు, సాంస్కృతిక మంత్రిత్వ శాఖల సహకారంతో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పరిశ్రమల అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) ఈ సమ్మేళనాన్ని నిర్వహించింది. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తోన్న జనజాతీయ గౌరవ్ వర్ష్ సమయంలో చేపట్టిన ఈ సమ్మేళనం ఒక కీలక ఘట్టంగా నిలిచిపోతుంది.

## భక్తి శ్రద్ధలతో శ్రీ సత్య సాయి బాబా వారి పల్లకి సేవ



జి.కొండూరు మేజర్ న్యూస్ : విజయవాడ రూరల్ మండలం పూర్వపు దత్తత గ్రామమైన షా బాద్ గ్రామంలో పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా వారి శత వర్ష జయంతి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా పల్లకి సేవ ను నిర్వహించారు.స్థానిక కోదండ రాలయం నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విజయవాడ పట్టణంలోని శ్రీసత్యసాయి సేవా సమితి సీతారామ పురం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.సత్య సాయిబాబ మందిరమైన పుట్టపర్తి నుండి నిర్వాహకులు పాదుకలను తీసుకొచ్చి షా బాద్ గ్రామ పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు నీరు,వారు పోసి హారతులు ఇచ్చి సాంప్రదాయ బద్ధంగా స్వామివారి పల్లకి సేవకు ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు స్వామి వారి పాదుకలను తమ తమ ఇళ్లలోకి తీసుకువెళ్ళి హారతులిచి ఇంటింటికి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.అనంతరం వికలాంగులు,వయోవృద్ధులు 25 మందికి నూతన వస్త్రాలు,ప్రసాదము లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సమితి కన్వీనర్ యన్.వి. ఎల్ నరసింహారావు, దత్తత గ్రామాల ఇంచార్జ్ టిజెఆర్ గుప్తా, షా బాద్ గ్రామ భజన మండలి కన్వీనర్ ఎల్.కోటేశ్వరరావు,పద్మాధికారులు,సేవాదళ్ సభ్యులు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వోల్ట్రాన్ భాగస్వామ్యంతో ఏపీ, తెలంగాణలో 14 టాటా ఈవీ మెగా చార్జర్ల ప్రారంభం

అమరావతి మేజర్ న్యూస్ : భారతదేశ ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) ఉద్యమంలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేస్తూ, దేశంలోనే అతిపెద్ద ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగా చార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ విద్యుత్‌కేంద్రాలు, భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా, పూర్తిస్థాయి సిబ్బందితో కూడిన బహిరంగ ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు. ఇవి ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత, సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయి. సహకార విస్తరణ 2.0 విధానం కింద దేశవ్యాప్తంగా ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించడంలో భాగంగా, టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుంది. ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు, పట్టణ జనసమ్మర్ద ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోంది. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయి. ప్రవేశపెట్టడం, తద్వారా భారతదేశంలో నిజంగా అవాంతరాలు లేని సుదూర ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేయడం. ఈ చారిత్రక ప్రారంభోత్సవంపై టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ, టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, బాలజీ రాజన్ మాట్లాడుతూ, "ఎలక్ట్రిక్ వాహనాల విప్లవం తన బలమైన వేగాన్ని కొనసాగిస్తున్నందున, సులభంగా అందుబాటులో ఉండే, విస్తృతమైన, నమ్మదగిన ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అవసరం చాలా అత్యవసరమైంది. వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ప్రారంభించడం మాకు గర్వకారణం. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయి. ఇప్పుడు దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ ఉండటం, వేగవంతమైన, నమ్మదగిన, ఇంధనం నింపుకొనే కేంద్రం వంటి ఛార్జింగ్ అనుభవాలకు మా అంకితభావాన్ని బలోపేతం చేస్తుంది. ఇది భారతదేశం అంతటా సులభమైన రవాణాను నడిపిస్తుంది" అని అన్నారు. ఈ ప్రారంభంపై వోల్ట్రాన్, సీఈఓ, రాజాశేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఈ కూడళ్లలో ఇరవైనాలుగు గంటలూ సిబ్బంది ఉంటారు, వినియోగదారులు ఛార్జింగ్ తర్వాత నగదు, కార్డు లేదా యుపిఐ ద్వారా చెల్లించవచ్చు కాబట్టి ఛార్జ్ చేయడానికి వారికి ఎటువంటి యాప్ అవసరం లేదు. దీనికి తోడు, ఈ కూడళ్లన్నీ చల్లటి ఎయిర్ కండిషన్డ్ లాంజ్‌లు, శుభ్రమైన విశ్రాంతి గదులు & అనేక ఆహారాలు కూడా అందుబాటులో ఉన్నాయి. టాటా.ఈవీ తో కలిసి, మేము భారతదేశంలో ఈవీ ఛార్జింగ్ యొక్క భవిష్యత్తును వేగవంతమైన, నమ్మదగిన & అత్యంత సౌకర్యవంతమైనదిగా పునఃసృష్టిస్తున్నాము. ఈ వేగాన్ని కొనసాగించి, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని మేము ఎదురుచూస్తున్నాము" అని అన్నారు.


# హిందూ దేవాలయాలు మన దేశానికి మూలాధారాలు



పెడన, మేజర్ న్యూస్ : హిందూ దేవాలయాలు మన దేశానికి సంప్రదాయానికి సంస్కృతికి ఆచారాలకు మూలాధారాలు అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుకి ఉందని హిందూ ధర్మ పరిరక్షకులు రాధా మనోహర్ దాస్ తెలిపారు.ఈ మేరకు ఆయన పట్టణంలో గల శ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలు మన దేశానికి సాంస్కృతికి ఆచారాలకి మూలధారాలన్నారు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుకి ఉందన్నారు పాకిస్తాన్ బంగ్లాదేశ్‌లలో హిందువులు తగ్గిపోవటం వలన ఆ దేశాల్లో ఏర్పడ్డాయి అన్నారు దేశ రక్షణ మన కర్తవ్యం అని చెబుతూ దేవాలయాలు కూడా కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతు న్నాయి పేర్కొన్నారు. ఇతర మతాల వాళ్ళు వాళ్ళ మతాలను కాపాడుకునేందుకు దేవాలయాలను నాశనం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని దేవాలయాలని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెడన హిందూ బంధువులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులకు సూచన



అవనిగడ్డ మేజర్ న్యూస్: గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు బాధ్యతగా పని చేసి అక్రమాలు, ఆక్రమణలు అరికట్టాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ - గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్థాయి అధికారులు బాధ్యతగా పనిచేసేలా మండల అధికారులు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఎస్సీ నివాస ప్రాంతాల్లో స్మశానాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. తదుపరి ప్రజా దర్బార్ ఈ నెల 20వ తేదీ అవనిగడ్డ రెవిన్యూ హాలులో ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థలో పని చేస్తున్న సిబ్బంది పనితీరును మండల అధికారులు క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బారులో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వాటిని పరిశీలించి, సత్వర పరిష్కారం చూపాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అవనిగడ్డ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వంశ పారంపర్య అర్చకులు తమ ఈనాం భూములకు శిస్తు చెల్లింపులో ఎదురైన ఇబ్బందులు వివరించారు. అవనిగడ్డ 4వ వార్డులో డ్రైనేజీ పొంగుతున్న సమస్యకు పరిష్కారం కోరారు. మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో రెండో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామానికి రెండో ఆశా కార్యకర్తని నియమించాలని గ్రామ ప్రముఖులు కోసూరు శివ నాగమల్లేశ్వరరావు కోరారు. మెరకనపల్లిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 25సెంట్ల స్మశానానికి దారి కోసం రోడ్డు ఏర్పాటు చేయాలని పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు అర్జీ సమర్పించారు. మోపిదేవి వెళ్లే కాలువ గట్టు మార్గం అభివృద్ధి చేసి ఉత్తర చిరువోలులంక, మేళ్లమర్తిలంక విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామ ప్రముఖులు వీరమాచినేని భవాని ప్రసాద్ తమ గ్రామం దేవరకోట గ్రామ సచివాలయ పరిధిలో ఉండటంతో, దాలిపర్రులో రైతు సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించాలని కోరారు. దాలిపర్రు ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని కోరారు. అవనిగడ్డ గ్రామ పంచాయతీ శానిటరీ కాంట్రాక్టర్ దుర్భాషలతో ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. వీటితో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి అర్జీలు రాగా ఎమ్మెల్యే స్వీకరించి తక్షణ పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి తహసీల్దార్లు కే.నాగమల్లేశ్వరరావు, వీరాంజనేయ ప్రసాద్, జే.సౌజన్య కిరణ్మయి, ముప్పిరిశెట్టి హరనాథ్, విజయ ప్రసాద్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, పంచాయతీ రాజ్ డీఈఈ పగడాల సురేష్, ఇరిగేషన్ శాఖ డీఈఈ గణపతి, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పర్వీన్ సుల్తానా, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఎం.వో.యు.




గుడ్లవల్లేరు నవంబరు 13 మేజర్ న్యూస్: స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్.టి.ఐ.హెచ్.) విజయవాడ తో ఎం.వో. యు. కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో జరిగిన చర్చల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, పి.జి.సి.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ లు పాల్గొనగా, అంగీకార పత్రాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్.టి.ఐ.హెచ్. ముఖ్య కార్యనిర్వహణాధికారి జి. క్రిష్ణన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ పరస్పరం సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నట్లు ఆయన తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రముఖ కళాశాలలతో ఆర్.టి.ఐ.హెచ్. విజయవాడ కలిసి పనిచేస్తూ ఆవిష్కరణ ఆధారిత ఆంధ్రప్రదేశ్ అనే భావనను కలుగజేస్తుందన్నారు. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యా సంబంధిత వ్యవస్థలో ఆవిష్కరణ, వ్యాపారాత్మకతను పెంపొందించడం సాధ్యపడుతుందన్నారు. ఆర్.టి.ఐ.హెచ్. తో జరిగిన అవగాహన ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ఆవిష్కర్తలను, సాంకేతిక ఉద్యమకర్తలను ప్రోత్సహించడం, నిధుల సహాయాన్ని కల్పించడం, మార్గదర్శకత్వం వహించడం, ఇంక్యుబేటర్ నెట్వర్క్ లు విద్యార్థులకు అందుబాటులో ఉంచడం, హ్యాకథాన్ లు, స్టార్టప్ బూట్ క్యాంపులు నిర్వహించడం, ఇన్నోవేషన్ సవాళ్ళను ఎదుర్కొనే నైపుణ్యం పై కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థులు తమ ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చుకునే మార్గాలను సూచించడం వంటి లక్ష్యాలతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేయనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కళాశాలకు జరిగిన ఒప్పందం పై కళాశాల యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, డైరెక్టర్ డాక్టర్ పి.సిద్ధయ్య, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, అకడమిక్ ట్రైనింగ్ అండ్ అడ్వాన్స్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. కామరాజు, వివిధ శాఖాధిపతులు, తదితరులు అభినందనలు తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి

### వైస్ చైర్మన్ కాజా

పెడన, మేజర్ న్యూస్ : సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని లేనిచో చర్యలు తీసుకుంటామని మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ కాజా అన్నారు. ఈ మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ఆదేశాల మేరకు పట్టణంలో గల స్థానిక 5 వ వార్డు లో,15వ ఫైనాన్స్ నిధులతో ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్డు, కల్వర్టు పనులను సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, వర్క్ ఇన్స్పెక్టర్ మోహన్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోర్లగొంది పరిధిలో 104 వైద్య సేవలపై అవగాహన

నాగాయలంక మేజర్ న్యూస్ : నాగాయలంక మండల పరిధిలోని సోర్లగొంధి గ్రామపంచాయతీ ఆవరణలో 104 వైద్య సేవలు వినియోగించు కోవాలని నాగాయలంక మండలం స్వర్ణ గొంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కొడాలి ప్రదీప్ కుమార్ పిలుపు నిచ్చినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 వైద్య శిబిరంలో 70 మంది వ్యక్తులను పరీక్షించి మందులను ఇచ్చామని తెలియ పరిచినారు అనంతరం మధ్యాహ్న వేళలో గృహ దర్శనములు చేసి పక్షవాతం వ్యాధితో బాధపడే వారిని పరీక్షించి పరామర్శించి తగిన మందులను అందజేశామని పేర్కొన్నారు. ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వచ్చే నిమోనియా వ్యాధి నుండి పిల్లలను రక్షించుకోవడానికి పిసివి వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు. జలుబు దగ్గును నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేస్తే నిమోనియా వ్యాధికి దారితీస్తాయని మెడికల్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తదానంతరం కమ్మన మూల గ్రామములో ర్యాలీ నిర్వహించి ప్రజలకు వ్యాధిని గుర్తించ దగ్గ లక్షణాలు వివరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ఐదు సంవత్సరాలలోపు పిల్లలో దగ్గు జలుబు జ్వరం ఉంటే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి పి.దాసి అనిత కమ్మనమోల ఏఎన్ఎం పడమటి రమాదేవి ఆశా కార్యకర్తలు నాగమల్లేశ్వరి లావణ్య వీరలక్ష్మి నాగలక్ష్మి పాల్గొని ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు తెలియపరిచినారు.

## గుడ్లవల్లేరులో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపిడిఓ, గ్రామ ప్రత్యేకాధికారి ఎండి ఇమ్రాన్, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు ఆదేశాల మేరకు బుధవారం ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పంచాయితీ పారిశుధ్య కార్మికులు నిర్వహించారు. స్థానిక సంత బజారు, అంబేద్కర్ బొమ్మ విగ్రహం పక్కన ఎప్పటి నుంచో ఉన్న ఆక్రమణలను శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, కాంట్రాక్టర్ మురాల నరేష్ తమ సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. అలాగే స్థానిక మెయిన్ రోడ్డు బస్టాండ్ సెంటర్‌లో కొందరు షాపు యజమానులు రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఐరన్ బోర్డులు, కాంక్రీట్ ర్యాంపులను తొలగించారు. దీంతో రోడ్డు మార్జిన్లలో వాహనాల పార్కింగుకు ఇబ్బందులు తొలగుతాయని భావిస్తున్నారు.

## పోతురాజు స్వామి దేవస్థానం వద్ద అన్న సమారాధన



నాగాయలంక మేజర్ న్యూస్ : గ్రామంలో వేంచేసి ఉన్న పోతురాజు స్వామి దేవాలయం వద్ద కార్తీక మాస సందర్భంగా నాగాయలంక గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు సబ్బినేని రాఘవయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సబ్బినేని మురళీకృష్ణ సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అన్ని దానాలలో కల అన్నదానము మిన్న, అన్న దానమును మించిన మరొకటి లేదు అని దాతల సహాయ సహకారంతో 326 వ రోజు దేవస్థానంనకు వచ్చే భక్తులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం దేవస్థాన నిర్వహణ కమిటీ వారు నిర్వహించు చున్నారు నిరంతరం స్వామివారి సన్నిధిలో జరుగు అన్నప్రసాద మును స్వీకరించి ఏర్పాటుచేసిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమాలు నిర్వహించుచున్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మొవ్వ మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మొవ్వ శాఖా గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మొవ్వ శాఖ గ్రంథాలయాధికారి టీ.కృష్ణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ఈ వారోత్సవాలు పురస్కరించుకుని చిన్నారులకు, విద్యార్థినీ విద్యార్థులకు వివిధ అంశాల్లో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ వంటి పోటీలు నిర్వహించనునట్లు తెలిపారు. ముగింపు రోజైనా 20వ తేదీన విజేతలైన విద్యార్థులకు పలువురు ప్రజాప్రతినిధులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చేతులమీదుగా బహుమతులు అందించనునట్లు కృష్ణకుమారి తెలిపారు.

## గన్నవరంలో నేడు ప్రజా దర్బార్

గన్నవరం, నవంబర్ 13, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించడంకోసం ప్రతి నియోజకవర్గ స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు గన్నవరం మండల ప్రజా పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయ ప్రాంగణంలోని మీటింగ్ హాల్‌లో జరగనుంది. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట రావు ఆధ్వర్యంలో జరుగనుంది. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు నేరుగా తెలియజేసి పరిష్కారం పొందే అవకాశం ఈ ప్రజా దర్బార్ ద్వారా లభిస్తుంది. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారి కోరారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించే పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని మానికొండ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోగినేని వెంకటేశ్వరరావు సూచించారు.బాపులపాడు మండలం కానుమోలు, వీరవల్లి గ్రంథాలయాధికారుల పర్యవేక్షణలో 14వ తేదీ నుండి 20తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడతాయని గురువారం తెలిపారు. కానమోలు గ్రంథాలయాధికారి రహీం,వీరవల్లి గ్రంథాలయాధికారి స్వర్ణలత, మానికొండ గ్రంథాలయాధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించబడతాయని వేర్వేరుగా తెలిపారు. విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని, విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపుసభలో బహుమతులు అందించడం జరుగుతుందని వివరించారు.

## ఘనంగా పడి పూజ- వన మహోత్సవం

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కార్తీక మాసం పర్వదినాలను పురస్కరించుకొని స్థానిక ఒకటో వార్డులో గురువారం 8వ వార్షిక వన మహోత్సవం, పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగాయి. కూటమి నాయకుడు యలవర్తి ఆది స్వామి ఆహ్వానం మేరకు యువనాయకుడు మండలి వెంకట్రామ్ విచ్చేసి అయ్యప్ప స్వామికి పూజలు చేసి హారతులు ఇచ్చారు. ఆయనకు కూటమి నాయకుల ఘనంగా స్వాగతం పలికి పూజల అనంతరం ఘనంగా సత్కరించారు. తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా కర్రసాము అసోసియేషన్ చైర్మన్ సింహాద్రి పవన్, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, యాసం లంకమ్మ, భోగిరెడ్డి బుజ్జిబాబు, మండలి శివప్రసాద్, రెడ్రౌతు కృష్ణ బాబు, తిమ్మన పుణ్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం పుట్ట శ్రీను, మత్తి పోతురాజు గురుస్వాములచే శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా జరిగింది. అనంతరం మధ్యాహ్నం మాలధారులకు సద్ది, భక్తులకు వన సమారాధన నిర్వహించారు.

## సంచార చికిత్స వైద్య సేవలపై అవగాహన.

నాగాయలంక నవంబర్ 13 మేజర్ న్యూస్ : సంచార సిహెచ్ వైద్య సేవలు వినియోగించుకోవాలని సొర్లగొంది గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి పిలుపునిచ్చారు నాగాయలంక మండలం రేమాల వారి పాలెం, తలగడదీవి కొత్తపాలెం గ్రామాలలో గురువారం మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ సంచార చికిత్స వైద్య శిబిరాలను నిర్వహించి 67 మంది నీ పరీక్షించి మందులను అందజేసినారు మధ్యాహ్న సమయంలో గృహ దర్శనములు చేసి పక్షవాతంతో మంచాన అతుకబడిన వారిని, వృద్ధులను పరీక్షించి తగిన మందులు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ కొడాలి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మధుమేహం రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి ప్రతి దినము వ్యాయామం చేయాలని పిలుపునిచ్చారు. బీపీని అదుపులో ఉంచుకొనుటకు తినుబండారాలలో ఉప్పును తగ్గించి వాడాలన్నారు.షుగర్ ని కంట్రోల్ లో ఉంచుకొనుటకు కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉన్నటువంటి పదార్థాలను తినాలని పిలుపునిచ్చారు. షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకొనుటకు మందులు ఎంత ప్రాముఖ్యమో అలాగే శరీర వ్యాయామం కూడా చాలా ముఖ్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వి సంజ శ్రీ ఏ ఎన్ ఎం ఎల్ సూర్య ఆశా కార్యకర్తలు బి రాణి ఎన్ సుజన ఇ శ్రీలక్ష్మి ఆర్ ఎల్ నాంచారమ్మ డీఈఓడి గంగాభవాని యన్ వీరబాబు తదితరులు పాల్గొనినారు.

## న్యుమోనియాను సమూలంగా నిర్మూలిద్దాం

మొవ్వ మేజర్ న్యూస్ : 5 సం.ల లోపు చిన్నారులకు సోకే న్యుమోనియా (నెమ్ము) వ్యాధిని సమ్మూలంగా నిర్మూలిద్దామని మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేశ్వరి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ అవేర్నెస్ యాక్షన్ ప్లాన్ ( ఎస్.ఎ.ఎ.ఎన్. ఎస్ ) కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 28 వ. తేదీ వరకు ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని తెలిపారు. మూడు నెలల 15 రోజులు పాటు జరిగే ఈ సర్వేలో ఐదు సం.ల లోపు చిన్నారుల్లోవచ్చే న్యుమోనియా (నెమ్ము)ను సమ్మూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వకపోవడం, పోషకాహార లోపం, చేతులు సరిగా కడుక్కోకపోవడం, తక్కువ బరువుతో చిన్నారులు జన్మించటం నాలుగు చేత చిన్నారుల్లో న్యుమోనియా సోకే ప్రమాదముందన్నారు. ఆరు నెలల నుంచి రెండు సం.ల వయసు గల చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలని సూచించారు. సకాలంలో టీకాలు వేయించడం, సురక్షితమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల చిన్నారుల్లో న్యుమోనియా వ్యాధిని సమ్మూలంగా నిర్మూలించవచ్చని డాక్టర్ రాజేశ్వరి తెలిపారు.

## కూలింగ్ వాటర్ క్యాన్ల వితరణ



హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు కూలింగ్ వాటర్ క్యాన్లను అందజేసినట్లు సీపీఎం నాయకుడు బర్రె లెనిన్ తెలిపారు.బాపులపాడు మండలం బందారుగూడెం గ్రామంలో హెల్త్‌సెంటరుకు అవసరమైన వాటర్క్యాన్లను గురువారం ఏఎన్ఎం నాగమణికి అందజేసారు. వీరంకి దుర్గయ్య జ్ఞాపకార్థం కుమారుడు రామారావు, బర్రె రెడ్డమ్మ జ్ఞాపకార్థం కుమారుడు లెనిన్ 4వాటర్క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయసిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## షిరిడిసాయిబాబా ఆలయంలో కార్తీక సమారాధన పూజ వైభవం

హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని షిరిడిసాయిబాబా ఆలయం లో గురువారం కార్తీక సమారాధన పూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు శివకుమారశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి, పరమశివునికి కుంకుమార్చన పూజ, దామోదరపూజ, అభిషేకం నిర్వహించారు. లంక పద్మశ్రీ, బేబీ సరోజిని, తవ్వా ఆదిలక్ష్మి తదితరో మహిళలు అధికసంఖ్యలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కోడెబోయిన బాబి, రావి ఈశ్వర్,సుధాలక్ష్మి, భవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కొనసాగుతోన్న అనధికార కట్టడాల తొలగింపు

**భవన నిర్మాణం చేసుకోవాలంటే ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి : చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్**









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనధికార కట్టడాలను తొలగించా మన్నారు విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ గురువారం పాయకాపురంలో ఉన్నా శాంతి నగర్, అరుండల్పేటలో అంబేద్కర్ భవన్ దగ్గర, గుణదల, కృష్ణలంక వద్ద గల అనధికార కట్టడాలను విజయవాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తు న్నారని, ప్లాన్ లేకుండా కట్టిన కట్టడాలను సిబ్బంది తొలగిస్తున్నారని అం దులో భాగంగా పాయకాపురంలో ఉన్నా శాంతి నగర్, అరుండల్ పేటలో అంబేద్కర్ భవన్ దగ్గర, గుణదల, కృష్ణలంక వద్ద గల అనధికార కట్టడాలను అధికారులు తొలగించారని, భవన నిర్మాణం చేసుకోవాలంటే ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలని అన్నారు.

# పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదు..



**వయోవృద్ధులకు ప్రేమ ఆప్యాయతలను పంచుదాం**

**భవిష్యత్తులో అదే ప్రేమను మన పిల్లల నుంచి పొందుదాం**

**వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలి**

**గ్రామస్థాయి లాఫింగ్ క్లబ్‌లు, జెన్ ఆల్ఫా ప్రాజెక్టులపై దృష్టిపెట్టండి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 13, మేజర్ న్యూస్ :** పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదని.. వయోవృద్ధులకు మనం ఈ రోజు ప్రేమ ఆప్యాయతలను పంచితే భవిష్యత్తులో మన పిల్లల నుంచి కూడా అవే ఆత్మీయతానురాగాలను పొందుతామని, వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ, తిరువూరు, నందిగామ రెవెన్యూ డివిజన్లతో పాటు అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారంతో పాటు వయోవృద్ధుల క్షేమం, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. మొత్తం 433 క్లెయిమ్‌లకుగాను ఇప్పటికే 395 క్లెయిమ్‌ల పరి ష్కారం జరగ్గా.. మిగిలిన క్లెయిమ్‌ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఏదో ఒకరోజు వృద్ధాప్యానికి చేరువ కావాల్సిందేనని.. ఈ రోజు మన తల్లిదండ్రు లను ఎలా చూస్తామో భవిష్యత్తులో మనకు కూడా అదేవిధమైన పరిస్థితులు ఎదురవుతాయన్న విషయాన్ని గుర్తించి వయోవృద్ధులకు ప్రేమను పంచుదా మన్నారు. ఈ విషయంలో ఎవరైనా తప్పుచేస్తే చట్టం ఓ కంట కనిపెడుతోం దని.. రక్షణ కల్పిస్తోందనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమం విషయంలో రెవెన్యూ, పోలీస్, వయోవృద్ధుల సంక్షేమం తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**ప్రతి గ్రామంలో లాఫింగ్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి:**

వయోవృద్ధుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రతి గ్రామంలోనూ లాఫింగ్ క్లబ్‌ల ఏర్పాటుకు చేయూతనివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో నెలలో ఒకసారి సీనియర్ సిటిజన్స్‌తో సమావేశాలు నిర్వహించాలన్నారు. డివిజన్, జిల్లాస్థాయిలోనూ ఇదేవిధమైన చొరవ చూపాలన్నారు. వయోవృద్ధులు తమ అనుభవాల సారాన్ని చిన్నారులకు తెలియజెప్పి.. వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు జెన్ ఆల్ఫాకు సరైన కార్యాచరణ రూపొందించాలన్నారు. తొలుత గురుకుల పాఠశాలలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ కేజీవీ సరిత, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఉమ్మడి కృష్ణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల సభ్యులు ఎన్.కామేశ్వరి, రామిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎన్.బాలాజీ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ గా నందిగామ ఆర్ డి ఓ కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి హాజరయ్యారు.

# ఆధునిక సాంకేతికతతో చర్యలు తీసుకుంటున్న విజయవాడ నగరపాలక సంస్థ



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతికతతో చర్యలు తీసుకుంటున్న విజయవాడ నగరపాలక సంస్థ అని ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో గురువారం ఉదయం ఉత్తరాఖండ్ ముస్సోరి లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అడ్మినిస్ట్రేషన్ లో శిక్షణ పొందుతున్న 20 మంది శిక్షణ ఆల్ ఇండియా సర్వీసెస్ ఆఫీసర్లకు ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ విజయవాడ నగర పాలక సంస్థ పనితీరు వివరించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ శిక్షణ ఆఫీసర్లకు విజయవాడ నగర పాలక సంస్థ భౌగోళిక విషయాలు, ఎన్ని విభాగాలున్నాయి, వాటి పనితీరు వివరించారు. ప్రతి విభాగం శాఖాధిపతి తమ తమ విభాగంలో వారు చేస్తున్న పనులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల ను వివరించారు. ఆధునిక సాంకేతికతతో విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న పనితీరు, ఉపయోగించే డ్రోన్ల విధానం వారికి వివరించారు. త దుపరి వారు హెచ్. బి కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను విచ్చేసి, అక్కడ డాక్టర్లు నిర్వహిస్తున్న విధులు ప్రజలకు అందిస్తున్న చికిత్సల గురించి తెలుసుకున్నారు. గవర్నర్పేటలోని సివిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి, అక్కడున్న ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి అక్కడ ఉపా ధ్యాయులు విద్యార్థులకు అందించే విద్యాబోధన గురించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్ర రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజినీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, సెక్రటరీ ఇంచార్జ్ కె. ప్రభుదాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డీఈఓ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఈలప్రోలు టీడీపీ అధ్యక్షుడుగా కడియాల వెంకటరావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఈలప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గ్రామానికి చెం దిన సీనియర్ నాయకులు కడియాల వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడియాల వెంకటరావు పార్టీ విధేయుడుగా, పార్టీ కార్యక్రమాలను విజయవం తంగా నడిపిస్తూ నాయకుడిగా గుర్తింపు తెచ్చు కున్నారు. ఆయన సేవను గుర్తించి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, గ్రామ పార్టీ కమిటీ సభ్యులలో ప్రధాన కార్యదర్శి గా సత్యనారాయణ కర్లం, ఉపాధ్యక్షులుగా నరేష్ బాబు రెంటపల్లి,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వెంకటరమణమూర్తి తుమ్మల,కడియాల సురేంద్రబాబు, రవిబాబు మిక్కిలికార్యదర్శిలు గా భూలక్ష్మి మందపాటి, గౌ తమి మండలరత్న కుమారి మిరియాల, కోశాధికారి గ అఖిల్ గంగూరి ని యామకం అయ్యారు. తమను బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారా మయ్య కు, ఇతర నాయకులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప స్వాముల పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముళ్ళపూడి గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వాముల పడిపూజా కార్యక్రమంలో పామర్రు శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో గురు స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక గ్రామసభ




**జి కొండూరు మేజర్ న్యూస్:** కీర్తిరాయునిగూడెం గ్రామంలో నిర్వహించిన స్వామిత్వ పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక గ్రామసభ కార్యక్రమంలో ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొం డపాటి విజయ్ కుమార్ పాల్గొని కీర్తిరాయునిగూడెం గ్రామంలో ఉన్న 364 గృహస్థులకు గాను 246 మంది గృహస్థులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని వారిలో ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. గృహస్థులు అందరూ కూడా సచివాలయ సిబ్బందికి సహకరించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తునటువంటి ఈ బృహత్తర కార్యక్రమాన్ని వినియోగించుకో వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, మాజీ జెడ్పి టిసి దొండపాటి రాము, సర్పంచ్ బొర్రా శోభనాద్రి, పంచాయతీ కార్యదర్శి కిషోర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999